ఎలిమినేటి మాధవరెడ్డికి నివాళి

భువనగిరి కలెక్టరేట్ : వడపర్తిలో మాధవరెడ్డి ఘాట్ వద్ద నివాళి అర్పిస్తున్న జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, మాజీ మంత్రి ఉమామాధవరెడ్డి

భువనగిరి అర్బన్, మార్చి 7 : దివంగత మాజీ మంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి 24వ వర్ధంతిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఏరియా దవాఖాన సమీపంలో ఉన్న మాధవరెడ్డి విగ్రహానికి జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, మాజీ మంత్రి ఎలిమినేటి ఉమామాధవరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు ఎడ్ల రాజేందర్‌రెడ్డి, పెంట నర్సింహ, ఎడ్ల సత్తిరెడ్డి, అతికం లక్ష్మీనారాయణగౌడ్, మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, ఏవీ కిరణ్ కుమార్, చెరుకు శివయ్య, డొప్ప వెంకటేశ్, యాట కుమార్, బచ్చు వెంకటేశ్, మోడెపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

మాధవరెడ్డి సేవలు చిరస్మరణీయం

భువనగిరి కలెక్టరేట్ : దివంగత మాజీ మంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి సేవలు చిరస్మరణీయమని జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, మాజీ మంత్రి ఎలిమినేటి ఉమామాధవరెడ్డి అన్నారు. మాధవరెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని మండలంలోని వడపర్తిలో ఆయన ఘాట్ వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే హన్మాపురంలో టీడీపీ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. మార్కెట్ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, నాయకులు శివయ్యగౌడ్, లక్ష్మీనారాయణగౌడ్, ఇక్బాల్‌చౌదరి, వెంకటేశ్, కుమార్, వెంకట్, మోహిన్, సుధాకర్‌నాయక్, గోపీనాయక్, మహేశ్, రమేశ్‌యాదవ్, ఉపేందర్, భిక్షపతి, లింగారెడ్డి, రాజేశ్, నరసింహ, మల్లయ్య పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని సంగెంలో ఎలిమినేటి మాధవరెడ్డి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళి అర్పించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు కీసరి రాంరెడ్డి, కాసుల కృష్ణగౌడ్, తాడూరి యాదగిరి, చంద్రారెడ్డి, జక్కల వెంకటేశ్, మల్లారెడ్డి, గంగిరెడ్డి, రామచంద్రు, రంగారెడ్డి, వెంకటేశ్, లింగారెడ్డి, మల్లేశ్, లింగస్వామి పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు

బహుమతులు గెలుచుకున్న విద్యార్థులు

వలిగొండ, మార్చి 7 : అంతర్జాతీయ మహిళ దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం, ముగ్గుల, పాటల పోటీల్లో మండల కేంద్రంలోని ప్రగతి డిగ్రీ కళాశాల విద్యార్థులు బహుమతులు గెలుచుకున్నారు. ముగ్గుల పోటీల్లో పి.నందిని మొదటి బహుమతి, పి.సోని ద్వితీయ బహుమతి, చిత్రలేఖనంలో వి.వాణిశ్రీ మొదటి, ఓర్సు మనీషా ద్వితీయ, వ్యాసరచనలో ఆసియా మొదటి, బి.శ్రావణి ద్వితీయ, పాటల పోటీల్లో ఎస్.అఖిల మొదటి, ఎండీ సోనం ద్వితీయ బహుమతులు గెలుచుకున్నారు. వీరికి గురువారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భువనగిరిలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో మెమెంటోలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందించింది.

ఎరువుల షాపు తనిఖీ

ఎరువుల షాపును తనిఖీ చేస్తున్న డీఏఓ అనూరాధ

అడ్డగూడూరు, మార్చి 7 : మండల కేంద్రంలోని ఎరువుల షాపును డీఏఓ అనూరాధ గురువారం తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులను విక్రయించాలని సూచించారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే మండలంలోని చిన్నపడిశాలలో పంటలను పరిశీలించారు. ఆమె వెంట ఏఓ అరుణకుమారి ఉన్నారు.

లైంగిక వేధింపులకు పాల్పడిన ఇన్విజిలేటర్ అరెస్ట్

భువనగిరి కలెక్టరేట్, మార్చి 7 : విద్యార్థినిపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఇన్విజిలేటర్ నాగరాజుపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు రూరల్ ఎస్ఐ సంతోష్‌కుమార్ గురువారం తెలిపారు. పట్టణ పరిధిలోని యూనిటీ కళాశాలలో పరీక్షలకు హాజరైన విద్యార్థినిని లైంగికంగా వేధింపులకు గురిచేశాడని బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టి నాగరాజును కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి నిందితుడికి రిమాండ్ విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

'ఐఐహెచ్‌టీని పోచంపల్లిలో ఏర్పాటు చేయాలి'

భూదాన్‌పోచంపల్లి, మార్చి 7 : రాష్ట్రానికి మంజూరైన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్స్‌టైల్స్(ఐఐహెచ్‌టీ)ని భూదాన్‌పోచంపల్లిలో ఏర్పాటు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పట్టణ కేంద్రంలో సీపీఐ మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోనే అత్యధికంగా చేనేత కార్మికులు చేనేత పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారని పేర్కొన్నారు. అనేక పోరాటాల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఐఐహెచ్‌టీని మంజూరు చేసిందని అన్నారు. సమావేశంలో గీత కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి పబ్బు యాదయ్య, సీపీఐ మండల కార్యదర్శి గోదల నాగభూషణం, పట్టణ కార్యదర్శి మిర్యాల కృష్ణమూర్తి, నాయకులు మహేందర్, నరసింహ, గణేశ్, రాములు పాల్గొన్నారు.

స్వర్ణకారుడి కళా నైపుణ్యం

- 40మిల్లీ గ్రాముల బంగారంతో సూక్ష్మ శివలింగం తయారు

చేతివేలి గోరుపై స్వర్ణకారుడు శివశంకర్ చారి తయారు చేసిన 0.04 మిల్లీల శివలింగం

మర్రిగూడ, మార్చి 7 : మండలంలోని తిరుగండ్లపల్లి గ్రామానికి చెందిన నారోజు శివశంకర్‌చారి తన వృత్తిలో కళా నైపుణ్యాన్ని కనబర్చాడు. పరమశివుడి మీద భక్తితో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని 40 మిల్లీ గ్రాముల బంగారంతో సూక్ష్మ శివలింగాన్ని తయారు చేశాడు. చేతి వేళ్లతో పట్టుకుంటే కూడా నిలువలేని లింగాకారాన్ని రూపొందించాడు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి

నార్కట్‌పల్లి, మార్చి 7 : చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన ఐతరాజు ముత్తిలింగం గోపలాయపల్లి వద్ద ఎన్‌హెచ్ 65 రోడ్డు పక్కన ఉన్న నర్సరీలో మొక్కలను చూసుకొని తిరిగి పయనమయ్యాడు. ఈ క్రమంలో వేణుగోపాల స్వామి గుట్ట ఆర్చ్ వద్ద యూ టర్న్ తీసుకుంటుండగా హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్తున్న కారు అతివేగంగా ఢీకొట్టింది. బలమైన గాయాలు కావడంతో ముత్తిలింగం(77)అక్కడికక్కడే మృతి చెండాడు. మృతుడి మనవడు సురేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ అంతిరెడ్డి తెలిపారు.

మహాశివరాత్రికి ఆలయాలు ముస్తాబు

ఆత్మకూరు(ఎం), మార్చి 7 : మహాశివరాత్రిని పురస్కరించుకొని మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో శివాలయాలను ముస్తాబు చేశారు. నేడు జరుగనున్న మహాశివరాత్రి వేడుకలను ఘనంగా జరుపుకోనున్నారు.

భువనగిరి కలెక్టరేట్ : మహాశివరాత్రి పర్వదినానికి శివాలయాలు ముస్తాబయ్యాయి. మండలంలోని పలు గ్రామాల్లోని శివాలయాలను విద్యుద్దీపాల అలంకరణలో కాంతులీనుతున్నాయి.

భువనగిరి అర్బన్ : శివరాత్రిని పురస్కరించుకుని పట్టణంలోని పచ్చలకట్ట సోమేశ్వరాలయం, బహార్‌పేటలోని శివాలయాలను ముస్తాబు చేశారు. విద్యుద్దీపాలతో అలంకరించారు. నేడు ఉదయం నుంచి శివాలయాలను దర్శించుకునేందుకు భక్తులు రానున్న క్రమంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

అనంతారంలో విద్యుద్దీపాల అలంకరణలో కాంతులీనుతున్న రామలింగేశ్వరాలయం

ఆత్మకూర్(ఎం)లో ముస్తాబైన శంభులింగేశ్వరాలయం

కప్రాయపల్లిలో ముస్తాబైన మహాలింగేశ్వరాలయం

సీతారామచంద్ర స్వామి ఆలయంలో పూజలు

హోమం నిర్వహిస్తున్న భక్తులు

చౌటుప్పల్, మార్చి 7 : పట్టణ కేంద్రంలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు చేశారు. శివరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గణపతి పూజ, స్వస్తివాచనం, పుణ్యాహవచనం, ధ్వజారోహణం, హోమం నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొబ్బిళ్ల మురళి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, ఉప్పల కృష్ణ, కాంశెట్టి చంద్రశేఖర్ గుప్తా, గుర్రం వెంకటేశం, పోలోజు శ్రీలత పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శివపార్వతుల కల్యాణం

మోటకొండూర్ : మహాశివరాత్రిని పురస్కరించుకుని ముందస్తుగా మండల కేంద్రంలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు భాస్కరుణి రఘునాథరాజు, పురోహితులు మణికంఠశర్మ, లింగ య్య, వెంకటేశ్వర్లు, భక్తులు పాల్గొన్నారు.

మహాశివుడే దేవాదిదేవుడు : రమణానంద మహర్షి

భక్తులకు ఆశీర్వచనం చేస్తున్న రమణానంద మహర్షి

భువనగిరికలెక్టరేట్, మార్చి 7 : శివరాత్రి మహాత్మ్యం అనిర్వచనీయమని, మహాశివుడే దేవాదిదేవుడని సిద్ధగురు రమణానందమహర్షి భక్తులను అనుగ్రహ భాషణం చేశారు. గురువారం మండలంలోని నాగిరెడ్డిపల్లిలో గల శివశక్తి అనుగ్రహ మహాపీఠం రమణేశ్వరంలో శివరాత్రి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకుని 45 ప్రతిష్ఠిత శివలింగాలు, 80 ప్రతిష్ఠిత విగ్రహాలకు అభిషేకం, అలంకరణ కార్యక్రమాలను భక్తుల సమక్షంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివరాత్రి వేడుకలను పురస్కరించుకుని శివశక్తి అనుగ్రహ మహాపీఠంలో వేలాది మంది భక్తులకు అన్నదానం, అల్పాహారం అందజేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు.

నేడు లక్ష్మీనరసింహుడి అఖండజ్యోతి యాత్ర ప్రారంభం

బీబీనగర్, మార్చి 7 : నేడు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా లక్ష్మీనరసింహ స్వామి 30వ అఖండ జ్యోతి యాత్ర హైదరాబాద్‌లోని బర్కత్‌పుర నుంచి ప్రారంభమై ఆదివారం బీబీనగర్ చేరుకోనున్నట్లు ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ కాసుల సత్యనారాయణగౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. యాత్రను యాదగిరిగుట్ట మాజీ ధర్మకర్త మంతెన రామలింగరాజు ప్రారంభించనున్నట్లు తెలిపారు. బీబీనగర్ మండల ప్రజలంతా అఖండజ్యోతి యాత్రను దర్శించుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

బీజేపీ మండలాధ్యక్షుల నియామకం

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 7 : బీజేపీ మండలాధ్యక్షుడిగా మండలంలోని అల్లందేవి చెరువు గ్రామానికి చెందిన సుర్వి రాజుగౌడ్ నియామకమయ్యారు. గురువారం జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజుగౌడ్ మాట్లాడుతూ.. తన ఎన్నికకు సహకరించిన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దోనూరి వీరారెడ్డి, జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

చౌటుప్పల్ రూరల్ : బీజేపీ మండలాధ్యక్షుడిగా అంఖిరెడ్డిగూడేనికి చెందిన చినుకని మల్లేశంయాదవ్‌ను నియమించినట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో పార్టీ పటిష్టతకు కృషి చేయాలని సూచించారు.

బీజేపీ పోచంపల్లి అధ్యక్షుడిగా సాహేశ్‌కుమార్

భూదాన్‌పోచంపల్లి, మార్చి 7 : బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షుడిగా డబ్బికార్ సాహేశ్‌కుమార్ నియామకమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని తెలిపారు. తన నియామకం కోసం కృషి చేసిన జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, ప్రధాన కార్యదర్శి ఎన్నం శివకుమార్, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు.

మంచినీటి ఎద్దడి నివారణకు సత్వర చర్యలు

- మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవితాలక్ష్మీనర్సింహారెడ్డి

మోత్కూరు మున్సిపాలిటీలోని సుందరయ్య కాలనీలో మంచినీటి పైపులైన్ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ కవితాలక్ష్మీనర్సింహారెడ్డి

మోత్కూరు, మార్చి 7 : వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు సత్వర చర్యలు చేపట్టనున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవితాలక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో పశువుల సంత నుంచి సుందరయ్య కాలనీ, అంగడి బజారులోని మంచి నీటి ట్యాంకులకు నీటి సరఫరాకు బోరు మోటారు, పైపులైన్ నిర్మాణ పనులను, 11వ వార్డులో పైపులైన్ నిర్మాణ పనులను ఆమె ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు ఏర్పడితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, కమిషనర్ శ్రీకాంత్, వెంకన్న, సుజాత, సిబ్బంది పాల్గొన్నారు.

అలాగే మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవితాలక్ష్మీనర్సింహారెడ్డిని రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

యాదగిరిగుట్ట, మార్చి 7 : ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. యాదగిరిగుట్ట పట్టణ సీఐ రమేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గౌరాయిపల్లికి చెందిన ఊట్కూరి కరుణాకర్(30) పట్టణంలో ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఇతనిపై పలు వివాదాల నేపథ్యంలో యాదగిరిగుట్ట పోలీస్‌స్టేషన్‌లో రౌడీషీటర్ నమోదు కాగా, 2017లో దోపిడీకి పాల్పడిన ఘటనలో కీసర పోలీస్‌స్టేషన్‌లో పీడీ యాక్ట్ నమోదై జైలు శిక్ష కూడా అనుభవించాడు. ఇటీవల ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుతోపాటు హత్యాయత్నం కేసు నమోదు కాగా పరారీలో ఉన్నాడు. యాదగిరిగుట్ట పోలీసులు పలుమార్లు ఇతని కోసం యత్నించినా ఆచూకీ లభించలేదు. గురువారం గౌరాయిపల్లిలోని తన స్వగృహంలో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని విగతజీవిగా పడి ఉన్నాడు. ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు సీఐ తెలిపారు. మృతుడి వద్ద పలు పేర్లతో రాసిన డైరీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కొలనుపాకలో జరిగిన ఘటనే కారణమని, ప్రత్యేకంగా వీరే నా చావుకు కారణమన్న అంశం మాత్రం ఎక్కడా లేదన్నారు. మృతికి గల పూర్తి కారణాలు తెలియాల్సి ఉందన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు చెప్పారు.

మాట్లాడుతున్న మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి మారుతీదేవి

ప్రతి స్త్రీని తల్లిగా గౌరవించాలి

- మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి మారుతీదేవి

భువనగిరి కలెక్టరేట్, మార్చి 7 : సమాజంలో ప్రతి స్త్రీని తల్లిగా గౌరవించాలని మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి మారుతీదేవి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని గురువారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, అనాజిపురం గ్రామపంచాయతీ సంయుక్త ఆధ్వర్యంలో 'మహిళల హక్కులు-సాధికారత'పై మండలంలోని అనాజిపురంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. స్త్రీ దేవతా స్వరూపమని, సమాజములో నేడు మహిళలపై జరుగు దుశ్చర్యలు అనాగరికమని పేర్కొన్నారు. మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండి అన్నింటిలో రాణించాలని సూచించారు. అదనపు జూనియర్ సివిల్ జడ్జి కవిత మాట్లాడుతూ.. మహిళలకు న్యాయపరమైన హక్కులపై అవగాహన కల్పించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, అదనపు సీనియర్ సివిల్ జడ్జి దశరథ రామయ్య మహిళలకు న్యాయ సేవా సంస్థ చట్టం పరిధిలో అందించే న్యాయ సలహాలపై వివరించారు. భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు నాగారం అంజయ్య మాట్లాడుతూ.. మహిళా సాధికారతే దేశ అభివృద్ధి అని పేర్కొన్నారు.

కార్యక్రమంలో ఎంపీటీసీ గునుగుంట్ల కల్పనాశ్రీనివాస్, మాజీ సర్పంచ్ హేమలతామల్లేశ్, కార్యదర్శి స్వాతి, పారాలీగల్ వలంటీర్ రాంబా యి, ఏజీపీబీ కేశవరెడ్డి, జైపాల్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



రాజాపేటలో సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

ఆలేరును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

రాజాపేట, మార్చి 7 : ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. గురువారం మండలంలోని నెమిల, రాజాపేట, నర్సాపురంలో ఈజీఎస్ నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకెళ్తున్నట్లు చెప్పారు. అనంతరం మహిళా దినోత్సవం పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గోపగాని బాలమణీయాదగిరిగౌడ్, జడ్పీటీసీ చామకూర గోపాల్‌గౌడ్, పీఆర్ డీఈ శ్రీరామ్, ఎంపీడీఓ నాగవేణి, ఎంపీఓ దినకర్, గ్రామ ప్రత్యేకాధికారి భరత్, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ కాలె సుమలత, మాజీ వైస్ చైర్మన్ రాపోలు లక్ష్మారెడ్డి, నాయకులు లక్ష్మణ్, రాజిరెడ్డి, బాలయ్య, కేదారి, నవీన్‌కుమార్, బాలరాజుగౌడ్, నరేశ్, బక్కయ్య, యాదేశ్ పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం

- నేటి నుంచి అక్కన్న-మాదన్న ఆలయ బ్రహ్మోత్సవాలు

బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన అక్కన్న-మాదన్న ఆలయం

బీబీనగర్, మార్చి 7 : మండలంలోని మహాదేవపురంలో గల అక్కన్న-మాదన్న ఆలయం బ్రహ్మోత్సవాలకు సిద్ధమైంది. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ చైర్మన్ దండెం ప్రభాకర్ మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా నేటి నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభంకానున్నట్లు తెలిపారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. శుక్రవారం ఉమామహేశ్వర స్వామి కల్యాణం, శనివారం వేణుగోపాల స్వామి కల్యాణం, ఆదివారం స్వామివారి రథోత్సవంతో బ్రహ్మోత్సవాలు పరిసమాప్తి అవుతాయన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

రామలింగేశ్వరాలయ వార్షికోత్సవం

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని పద్మానగర్‌కాలనీలో బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో నేటి నుంచి ఆదివారం వరకు 23వ వార్షిక కల్యాణోత్సవ కార్యక్రమాలు నిర్వహించనునట్లు ఆలయ చైర్మన్ కుడికాల భిక్షపతి, ప్రధాన కార్యదర్శి పొట్టబత్తిని ధనుంజయ తెలిపారు. 8న పార్వతీపరమేశ్వరుల కల్యాణం, 9న శతఘటాభిషేకం, అన్నదానం, 10న రథోత్సవం నిర్వహించనున్నట్లు చెప్పారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

- టీజీఓ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి

రామన్నపేట, మార్చి 7 : ట్రెజరీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం శాయశక్తులా కృషి చేస్తానని తెలంగాణ ట్రెజరీ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గంగుల పురుషోత్తంరెడ్డి అన్నారు. గురువారం టీజీఓ స్టేట్ అడ్వైజర్‌గా ఎన్నికైన ఆయనను గురువారం ఉమ్మడి నల్లగొండ ట్రెజరీ ఉద్యోగులు నల్లగొండలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రెజరీకి పూర్వవైభవం తీసుకొస్తానని తెలిపారు. సన్మానించిన వారిలో నల్లగొండ డీడీ సంపూర్ణ, జిల్లా అధ్యక్షుడు ప్రసన్నకుమార్, అసోసియేట్ అధ్యక్షుడు జావిద్, రాజేశ్‌కుమార్, ప్రశాంత్, అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

ఆత్మకూరు(ఎం) : మొరిపిరాల ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో విద్యార్థులు

యాదగిరిగుట్ట, మార్చి7 : మండలంలోని సాధువెల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాండురంగం, ఉపాధ్యాయులు సోమయ్య, సంతోష్, బాలకృష్ణ పాల్గొన్నారు.

ఆలేరు రూరల్ : మండలంలోని కొలనుపాక ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని జరుపుకొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇస్తారి, ఉపాధ్యాయులు పోచయ్య, శ్రీధర్, బాలరాజు, దశమంతరెడ్డి, రమేశ్, భవాని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలేరు రూరల్ : కొలనుపాక ప్రాథమికోన్నత పాఠశాలలో..

ఆత్మకూరు(ఎం) : మండలంలోని మొరిపిరాల ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవం జరుపుకొన్నారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం యాస పద్మారెడ్డి, మాజీ సర్పంచ్ బద్దం కల్పనావెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.